RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

EDITORIAL

ఎడిటోరియల్

QUICK TODAY

quicktodaynews.com

మంగళవారం 03 ఫిబ్రవరి 2026



సంపాదకీయం

# భారత పురోగతి కాగితాలకే పరిమితం!

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యునులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేవి లేదని గుర్తించాలి. గ్రావిణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రావిణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ?గనాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేవి కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రావిణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

# ఓటర్ల చేతుల్లోనే 'పట్టణ' భవితవ్యం



దేశాభివృద్ధిలో పట్టణీకరణ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో పట్టణాల అభివృద్ధి విస్తరణ ప్రాముఖ్యత సంతరించుకుని ఉంది. ప్రపంచీకరణ విసురుతున్న పోటీని తట్టుకోవాలంటే పట్టణాలు ఆధునిక రీతిలో శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందాలి. నగరాల/ పట్టణాల అభివృద్ధి అనేది మెరుగైన మున్సిపాలిటీల పాలన విధానాల మీద ఆధారపడి ఉంటుంది. మున్సిపాలిటీలకు నిర్దిష్ట కాలములో ఎన్నికల నిర్వహించి స్థానిక స్వపరిపాలనకు ప్రభుత్వంచర్యలు తీసుకుంటుంది. స్థానిక సంస్థల సాధికారితలో భాగంగా మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తుంది. మున్సిపాలిటీలో/ మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డు/డివిజన్ /కౌన్సిలర్/ కార్పొరేటర్ ల పాత్ర ప్రధాన మైంది. వార్డు /డివిజన్/పట్టణం అభివృద్ధి ప్రజలు ఎన్నుకునే కౌన్సిలర్ కార్పొరేటర్ నాయకత్వ దక్షత మీద ఆధారపడి ఉంటుంది ఎవరిని ఎన్నుకోవాలి? అనేది ఓటర్ల విజ్ఞతపై ఆధారపడి ఉంటుంది.

**ఓటు తల రాతను మార్చే సాధనం**

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది కేవలం ఓటు మాత్రమేకాదు అది మన తలరాతనుమార్చే సాధనం.

వార్డ్/ డివిజన్/పట్టణ ప్రజల భవిష్యత్తును పిల్లల భవిష్యత్తు నిర్ధారించే ఒక వజ్రాయుధం. ఎన్నికల్లో డబ్బు ఉచిత ప్రలోభాలు మధ్యం కులం బంధువుల వ్యామోహం ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. మాయమాటల వ్యామోహంలో పడి ఓటర్లు తప్పుడు వ్యక్తిని ఎన్నుకుంటున్నారు. ఫలితంగా నగరాలు పట్టణాలు అభివృద్ధి చెందడం లేదు. పట్టణాలు మురికి కూ పాలుగా కాలుష్య కాసారాలుగ మారిపోయి ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఓటరు తమ ఓటును అభివృద్ధి వైపే వేయాలి అనేధి నినాదానికే పరిమితం చేయకుండా అభివృద్ధికి పాటుపడే అభ్యర్థికేఓటువెయ్యాలి.

**వార్డ్ / డివిజన్ / పట్టణ ప్రగతిని కాంక్షించే వారిని కౌన్సిలర్ గా/ కార్పొరేటర్ గాఎన్నుకోవాలి.**

ఉత్తమ అభ్యర్థిని కౌన్సిలర్ గా/ కార్పోరేటర్ గా ఎన్నుకోవాలి.

రాష్ట్రంలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్/ కార్పొరేటర్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థుల నేర చరిత్ర' ప్రజాసేవలో వారు చేసిన గణనీయమైన సేవలు ప్రజలతో వారికి వున్న ప్రజా సంబంధాలు' ప్రజలకు ఎల్ల వేళలా అందు బాటులో వుండి వార్డ్/ డివిజన్ / పట్టణ భవిష్యత్ తరాలకు కావలసిన జీవన నాణ్యతను పెంపొందించే శక్తిసామర్థ్యాలు కలిగి పట్టణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు పాటు పడే ఉత్తమ అభ్యర్థులను విజ్ఞత గల ఓటర్లు తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలి.

**అందుబాటులో ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలి**

వార్డు/ డివిజన్/(పట్టణ) సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని ఎన్నుకోవాలి. ఆపదలో నేను ఉన్నాను అని భరోసా ఇచ్చే నాయకత్వం కావాలి . ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు భరోసానిచ్చి ముందు నిలబడే నిజమైన నాయకుడు కావాలి. గెలిచిన తర్వాత కనపడకుండా పోయేవాడు కాదు .కష్టంలో ప్రజల మధ్య ఉండేవాడు మనకు కావాలి. ఎన్నుకునే వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం కల్పించాలి. సామాన్యులకు అందుబాటులో ఉండాలి .నిజాయితీగా సేవా దృక్పథం కలిగిన వ్యక్తిని కౌన్సిలర్ గా / కార్పోరేటర్గా ఎన్నుకోవాలి.ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టి గెలిచేవాడు ఆ డబ్బును సంపాదించడం మీద దృష్టి పెడతాడు నిధులను దుర్వినియోగం చేస్తాడు .అవినీతి పాలనకు తెరతీస్తాడు. ప్రజల అభిమానాన్ని నమ్ముకుని సేవ చేయాలనే తపన ఉన్న వ్యక్తిని ఎన్నుకుంటే వార్డు /డివిజన్/ పట్టణం అభివృద్ధి జరుగుతుంది .అవినీతి లేని నేర రహితుడు నిజాయితీ పరుణ్ణి ఎన్నుకుంటే ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు యొక్క లాభాలు ప్రత్యక్షంగా ప్రజలకు చేరుతాయి. కౌన్సిలర్ /కార్పొరేటర్ పదవికి పోటీ చేసే అభ్యర్థి వార్డు/డివిజన్లో/ పట్టణంలో విద్యా వైద్య ఆరోగ్య5 వాతావరణ పర్యావరణ రంగాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తాడో? ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాల అమలుకు నిధులను ఏ విధంగా సమీకరిస్తాడో బహిరంగంగా ప్రకటించాలి. నిజాయితీ గల అభ్యర్థికి ఓటు వెయ్యాలి. ఒక అభ్యర్థిని ఎన్నుకునేటపుడు అభ్యర్థి ఎంత సామాజిక సేవ చేశాడన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. సామాజిక సేవా పాలనా దక్షత ప్రజా సంబంధాలు నిబద్ధత నీతి నిజాయితీ అభ్యర్థి ఎన్నికకు గీటు రాయి కావాలి.ఓటర్లు మద్యానికి మందుకు బీరు బిర్యాని ముక్క చుక్కకు బానిసలై అవినీతి పరులను ఎన్నుకోవద్దు. అసమర్తులను అవినీతి పరులను ఓటుతో వేటు వెయ్యాలి . ఓటు ద్వారా వారిని బహిష్క రించాలి.

**ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకోవాలి.**

ఓటర్లు గాఢ నిద్ర మానుకొని ఉత్తమఅభ్యర్థులనుఎన్నుకోవాలి.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో కౌన్సిలర్గా /కార్పొరేటర్ గా బాధ్యతలను నిర్వహించే సామర్థ్యం వున్న వారిని గుర్తించాలి . విద్యావంతులైన అభ్యర్థి మెరుగైన నిర్ణయాలు తీసుకోగలడని సాధారణ ఓటరు అర్థం చేసుకోవాలి. కౌన్సిలర్/ కార్పొరేటర్ అభ్యర్థి కి వార్డు డివిజన్ స్థితి గతులు పరిస్థితుల మీద మేధస్సుతో కూడిన దూర దృష్టితో కూడిన అభివృద్ధి దృక్పథం కలిగి వుండాలి.నేర రికార్డులు ఉన్న అభ్యర్థిని బహిష్కరించాలి. ఉచితాలకు స్వస్తి పలకాలి. ఉచితాలు ప్రకటించి ఓటర్లను ఆకర్షించేందుకు చేసే చర్యలు చట్ట విరుద్ధమైనవిగా ప్రకటించి అభ్యర్థి పైన ఎన్నిక కమిషన్ చర్యలుతీసుకోవాలి.

**ఓటర్లు గాఢ నిద్ర మానుకొని ఉత్తమఅభ్యర్థులనుఎన్నుకోవాలి.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో కౌన్సిలర్గా /కార్పొరేటర్ గా బాధ్యతలను నిర్వహించే సామర్థ్యం వున్న వారిని గుర్తించాలి . విద్యావంతులైన అభ్యర్థి మెరుగైన నిర్ణయాలు తీసుకోగలడని సాధారణ ఓటరు అర్థం చేసుకోవాలి. కౌన్సిలర్/ కార్పొరేటర్ అభ్యర్థి కి వార్డు డివిజన్ స్థితి గతులు పరిస్థితుల మీద మేధస్సుతో కూడిన దూర దృష్టితో కూడిన అభివృద్ధి దృక్పథం కలిగి వుండాలి.నేర రికార్డులు ఉన్న అభ్యర్థిని బహిష్కరించాలి. ఉచితాలకు స్వస్తి పలకాలి. ఉచితాలు ప్రకటించి ఓటర్లను ఆకర్షించేందుకు చేసే చర్యలు చట్ట విరుద్ధమైనవిగా ప్రకటించి అభ్యర్థి పైన ఎన్నిక కమిషన్ చర్యలుతీసుకోవాలి.**



- నేదునూరి కనకయ్య

రాష్ట్ర అధ్యక్షులు

తెలంగాణ ఎకనామిక్ ఫోరం

కరీంనగర్


9440245771

# మండలంలో నెలకొన్న విద్యుత్తు సమస్యను పరిష్కరించండి

**- ట్రాన్స్ కో ఏఈని కోరిన సీపీఐ కార్యదర్శి చల్లా శ్రీనివాసులు**

**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ), ఫిబ్రవరి 2, (క్విక్ టుడే న్యూస్) :**

మండలంలో విద్యుత్తు సరఫరాలో తరచూ ఏర్పడుతున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్ కో ఏఈగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జయవర్ధన్ రెడ్డిని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు సోమవారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 సబ్ స్టేషన్లు కలిగిన మండలంలో గత మూడేళ్లుగా రెగ్యులర్ ఏఈ లేక చాలామంది సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిసు న్నారన్నారని చెప్పారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ముఖ్యంగా వర్షాకాలంలో తరచూ విద్యుత్తు పోతుండ డంతో సకాలంలో విద్యుత్ సిబ్బంది స్పందిం చకపోవడంతో రోజుల, వారాల తరబడి కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. విద్యుత్ సరఫరా విషయమై కరెంట్ ఆఫీస్ కు ఫోన్ చేస్తే ఇక్కడ సిబ్బంది స్పందించడం లేదని, అదేవిధంగా ముదిగుబ్బ పాతూరిలో 24 గంటల కరెంట్ సరఫరా లో భాగంగా జరుగుతున్న ప్రత్యేక విద్యుత్ లైన్ పనులు తొందరగా పూర్తి చేసి విద్యుత్తు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## చెట్టును బలంగా ఢీకొన్న టూవీలర్

**ఇద్దరి ప్రాణాలను మింగిన అతివేగం**

**తిరుపతి, ఫిబ్రవరి2 (క్విక్ టుడే న్యూస్):**

తిరుపతి జిల్లా నాగలాపురం మండలం కృష్ణాపురం వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై నుంచి తిరుపతికి వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్తున్న ఇద్దరు యువకులు ప్రమాదానికి గురయ్యారు. కృష్ణాపురం వద్ద ఉన్న ప్రమాదకరమైన మలుపులో వేగంగా వస్తున్న బైక్.. ఒక్కసారిగా అదుపుతప్పి హైవే పక్కనే ఉన్న చింత చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రమాదంలో . పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సవిపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## 9,10 తేదీల్లో ఉస్మానిలో తెలుగు లిటరరీ కాంగ్రెస్

**హైదరాబాద్, ఫిబ్రవరి2 (క్విక్ టుడే న్యూస్):**

ఈనెల 9, 10 తేదీల్లో రూమ్ నెంబర్ 133, ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు రెండవ తెలుగు లిటరరీ కాంగ్రెస్ జరగబోతోంది. యువ రచయితల సాహిత్య సజన కేంద్రంగా జరగబోతున్న ఈ కాంగ్రెస్లో మొత్తం పది సెషన్లు ఉంటాయి. దాదాపు 55 మంది యువ కవులు, రచయితలు, నవలాకారులు, విమర్శకులు, సినిమా రచయితలు పాల్గొంటారని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం తెలిపారు. ఈ రెండు రోజులూ ఆర్ట్స్ కళాశాల ముందు బహిరంగ ఆవరణలో కవితా దునియా, కవిత జిందగీ పేర్లతో కవితా పఠనం, గాన/కళా ప్రదర్శనలు జరుగుతాయి. దీంట్లో దాదాపు 40 మంది యువ కవిగాయకులు, జానపద వత్తికళా ప్రదర్శకులు పాల్గొంటారు. ఈ రెండవ కాంగ్రెస్ కు డైరెక్టర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ చింతకింది కాశీం, కన్వీనర్‌గా తెలుగుశాఖ అధ్యక్షులు, ఆచార్య సాగి కమలాకర శర్మవ్యవహరిస్తారు.